# ఇండియన్ పాలిటీ

**1.** కింది సంఘటనలకు సంబంధించి సరైన చారిత్రక క్రమం ఏది?

ఎ) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు

బి) రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ప్రారంభం

సి) మింటో-మార్లే సంస్కరణల బిల్లు

1) ఎ, బి, సి
2) బి, సి, ఎ
3) సి, బి, ఎ
4) సి, ఎ, బి

**2.** ఇప్పటి వరకు ప్రవేశికను ఎన్నిసార్లు సవరించారు?

1) 2
2) 3
3) సవరించలేదు
4) 1

**3.** కింది వాటిలో సమాఖ్య వ్యవస్థ అమల్లో లేని దేశం?

1) అమెరికా
2) ఆస్ట్రేలియా
3) కెనడా
4) పైవేవీ కాదు

**4.** కింది వాటిలో రాజ్యాంగ ఏకకేంద్రక లక్షణాలను బలపరిచే అంశాలేవి?

ఎ) భారతదేశంలో రాష్ట్రాలు అవిచ్ఛిన్నమైనవి.

బి) రాజ్యసభలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం సమానంగా లేదు.

సి) కేంద్ర - రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధ అధికార విభజన

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, సి
4) ఏదీకాదు

**5.** జతపరచండి.

| **జాబితా – I** (సమాఖ్య లక్షణాలు) | **జాబితా – II** (గ్రహించిన దేశాలు/చట్టాలు) |
|---|---|
| ఎ) కేంద్ర - రాష్ట్రాల మధ్య అధికార విభజన | 1) 1935 చట్టం |
| బి) ద్విసభా విధానం | 2) అమెరికా |
| సి) రాజ్యాంగ ఔన్నత్యం | 3) బ్రిటన్ |
| డి) సమాఖ్య నమూనా | 4) కెనడా |

1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**6.** వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సరైన ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం భావిస్తే వారికోసం కొన్ని ఉద్యోగాలను రిజర్వు చేస్తూ నిబంధనలను రూపొందించవచ్చు. ఈ విషయానికి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) ఆర్టికల్ 16 (3)
2) ఆర్టికల్ 16 (4)
3) 16 (4) (A)
4) 16 (5)

**7.** జతపరచండి.

| **జాబితా – I** (ప్రకరణం) | **జాబితా – II** (వివరణ) |
|---|---|
| ఎ) 39 (a) | 1) స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం. |
| బి) 39 (b) | 2) స్త్రీ, పురుషులకు సరైన జీవనోపాధి కల్పించాలి. |
| సి) 39 (c) | 3) భౌతిక వనరులను ప్రజలందరి సమష్టి ప్రయోజనం కోసం పంపిణీ జరిగేలా ప్రభుత్వం చూడాలి. |
| డి) 39(d) | 4) ప్రభుత్వ ఆర్థిక విధానాలు, సంపద, ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడాలి. |

1) ఎ-2, బి-3, సి-4, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-1, డి-4 4) ఎ-3, బి-2, సి-4, డి-1

**8.** కింది వ్యాక్యాల్లో సరైన వాటిని గుర్తించండి.

ఎ) రాజ్యాంగం అమలు నాటికి 10 ప్రాథమిక విధులు అందులో ఉన్నాయి.

బి) 1976 లో కొత్తగా ఒక విధిని చేర్చడం వల్ల ప్రస్తుతం 11 ప్రాథమిక విధులు ఉన్నాయి.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి రెండూ 4) ఎ, బి రెండూ కాదు

**9.** ఏయే సందర్భాల్లో భారత రాష్ట్రపతికి పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించే అధికారం ఉంది?

ఎ) సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగే ప్రథమ సమావేశ ప్రారంభం

బి) ప్రతి సమావేశ ప్రారంభం

సి) ప్రతి సంవత్సరం ప్రథమ సమావేశ ప్రారంభం

డి) ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశ ప్రారంభం

1) బి, సి 2) ఎ, డి 3) ఎ, సి 4) బి, డి

**10.** కింది వాటిలో భారత ప్రధానమంత్రి విధి కానిది ఏది?

1) మంత్రి మండలి నిర్ణయాలన్నింటినీ రాష్ట్రపతికి తెలియజేయడం.

2) రాష్ట్ర వ్యవహారాల పాలనకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రపతికి అందజేయడం.

3) రాష్ట్రపతి కోరినట్లయితే మంత్రిమండలి పరిశీలన కోసం ఏ విషయాన్నైనా సమర్పించడం.

4) కేబినెట్ సమావేశం అజెండాను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం.

**11.** కింది ఏ రంగాలకు చెందిన విశిష్ట సభ్యులను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు?

ఎ) కళలు బి) సాహిత్యం సి) సైన్సు డి) సామాజిక సేవ

ఇ) అంతర్జాతీయ సంబంధాలు

1) ఎ, బి, సి, ఇ 2) సి, డి, ఇ 3) ఇ మాత్రమే 4) ఎ, బి, సి, డి

**12.** కింది వ్యాక్యాల్లో సరైనది ఏది?

1) ఉప రాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం మొదటగా రాజ్యసభలో ప్రవేశ పెట్టాలి.

2) ఉప రాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం మొదటగా లోక్‌సభలో ప్రవేశపెట్టాలి.

3) ఉప రాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు

4) ఉప రాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టకూడదు.

**13.** ఏ అధికరణం ప్రకారం కేంద్ర మంత్రి మండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది?

1) 75 (1) (ఎ) 2) 75 (2) 3) 75 (3) 4) 75 (4)

**14.** రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన బిల్లుకు సంబంధించిన గవర్నర్ అధికారాల విషయంలో కింది వాటిలో సరైన వ్యాఖ్యలు ఏవి?

ఎ) ఆయన బిల్లుకు సమ్మతి తెలపవచ్చు.

బి) నిర్ణయాన్ని తెలుపకుండా ఉండవచ్చు.

సి) రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వు చేయవచ్చు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి

**15.** రాష్ట్రంలో శాసనమండలి రద్దు లేదా ఏర్పాటుకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన?

1) నిబంధన 168 2) నిబంధన 169 3) నిబంధన 170 4) నిబంధన 171

**16.** రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాలు / విధులు ఏవి?

ఎ) మంత్రులను నియమించడం, వారికి పోర్ట్‌ఫోలియోలు కేటాయించడం.

బి) మంత్రుల మధ్య విభేదాలను పరిష్కరించడం.

సి) గవర్నరుతో అధికార సంబంధాలను నిర్వహించడం.

1) ఎ మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, బి మాత్రమే 4) బి, సి మాత్రమే

**17.** ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేహార్ ఎన్నోవారు?

1) 41వ 2) 42వ 3) 43వ 4) 44వ

**18.** కింద పేర్కొన్న వాటిలో పార్లమెంటు అధికారాలను దెబ్బతీసిన కేసు ఏది?

1) సజ్జన్ సింగ్ vs రాజస్థాన్ రాష్ట్రం 2) కేశవానంద భారతి vs కేరళ రాష్ట్రం

3) శంకరీ ప్రసాద్ vs భారత్ యూనియన్ 4) గోలక్‌నాథ్ vs పంజాబ్ రాష్ట్రం

**19.** పార్లమెంటు సమావేశాలకు రాష్ట్రపతి పిలుపు ఇవ్వని పక్షంలో ఆశ్రయించే రిట్?

1) సెర్షియోరరి 2) మాండమస్

3) కోవారెంటో 4) ఏ రిట్‌ను జారీచేయడానికి వీలులేదు

**20.** హైకోర్టు జడ్జి వయసుకి సంబంధించి వివాదం ఏర్పడితే రాష్ట్రపతి ఎవరి సలహా తీసుకోవాలి?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3) కేంద్ర అటార్నీ జనరల్ 4) కేంద్ర న్యాయశాఖ మంత్రి

**21.** కిందివారిలో మాండమస్ నుంచి మినహాయింపు పొందేవారు?

1) కలెక్టర్ 2) మేయర్ 3) ఎస్పీ 4) వీరెవరూ కాదు

**22.** కింది వివరణల్లో సరైనవి.

భారత రాజ్యాంగాన్ని అనుసరించి న్యాయ సమీక్ష

ఎ) రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ఒక భాగం.

బి) రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే దీన్ని తీసివేయడం లేదా తొలగించడం సాధ్యమవుతుంది.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి ఏదీకాదు

**23.** కింది వాటిలో రాజ్యాంగ మౌలిక లక్షణం కానిది?

1) సమాఖ్య 2) లౌకికవాదం 3) న్యాయ సమీక్షాధికారం 4) న్యాయస్థానం క్రియాశీలత

**24.** గ్రామ సభ అంటే?

1) గ్రామ ప్రజలు 2) గ్రామ ఓటర్లు 3) సర్పంచి, మెంబర్లు 4) పై అందరూ

**25.** పంచాయతీ రాజ్ వ్యవస్థను దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు

1) అధికార కేంద్రీకరణకు 2) అధికార వికేంద్రీకరణకు

3) అభివృద్ధికి 4) అధికారాల సమ్మేళనానికి

**26.** ఏడాదిలో కనీసం రెండు సార్లు గ్రామ సభ సమావేశం కాని పక్షంలో...?

1) నిధులు మంజూరు కావు

2) సర్పంచ్ పదవి రద్దవుతుంది

3) వార్డు మెంబర్ల పదవికి మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారు

4) రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పంచాయతీ వ్యవహారాలను పర్యవేక్షిస్తుంది.

**27.** **నిశ్చిత వాక్యం (A):** భారత రాజ్యాంగం ప్రస్తుతం పంచాయతీరాజ్ సంస్థలకు క్రమం తప్పకుండా నిధుల ప్రవాహాన్ని అందించే యంత్రాంగాన్ని సమకూర్చింది.

**హేతువు (R):** నిధుల కొరత వల్ల పంచాయతీ రాజ్ సంస్థలు తమకు అప్పగించిన విధులను నిర్వ హించడంలో విఫలమవు తున్నాయి.

1) A, R లు రెండూ వాస్తవం. A కు R సరైన వివరణ.

2) A, R లు రెండూ వాస్తవం. A కు R సరైన వివరణ కాదు.

3) A వాస్తవం R అవాస్తవం.

4) A అవాస్తవం R వాస్తవం.

**28.** కింది వాటిలో రాజ్యాంగం రాజ్యసభకు సమకూర్చిన అధికారం ఏది?

1) ద్రవ్యబిల్లుని తిరస్కరించడం లేదా సవరించడం.

2) ఒక బిల్లు ద్రవ్యబిల్లు అవునా, కాదా అని నిర్ణయించడం.

3) ప్రభుత్వ వ్యయానికి ఓటు వేయడం.

4) 14 రోజులకు మించకుండా ద్రవ్యబిల్లుని జాప్యం చేయడం.

**29.** పార్లమెంటు అంటే?

1) లోక్‌సభ 2) రాజ్యసభ

3) లోక్‌సభ, రాజ్యసభ 4) లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి

**30.** లోక్‌సభ రద్దయితే?

1) స్పీకర్ పదవి రద్దవుతుంది.

2) స్పీకర్ పదవి రద్దుకాదు.

3) రద్దు చేయాలా, వద్దా అన్నది రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

4) ఈ అంశం గురించి రాజ్యాంగంలో ప్రస్తావించలేదు.

**31.** రాష్ట్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య మొత్తం విధానసభ సభ్యుల సంఖ్యలో 15% మించరాదు. దీనికి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

1) 73 వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 42 వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 91 వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 44 వ రాజ్యాంగ సవరణ చట్టం

**32.** రాష్ట్రంలో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేసే అధికారం ఎవరికి ఉంది?

1) పార్లమెంటు
2) గవర్నర్
3) రాష్ట్ర ముఖ్యమంత్రి
4) రాష్ట్రపతి

**33.** శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అధికారం ఎవరికి ఉంది?

1) ఎన్నికల కమిషన్ 2) గవర్నర్ 3) ముఖ్యమంత్రి 4) పార్లమెంటు

**34.** 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఉమ్మడి జాబితాలో చేర్చని అంశం?

1) జనాభా నియంత్రణ
2) ధరల నియంత్రణ
3) న్యాయ వ్యవహారాలు
4) తూనికలు, కొలతలు

**35.** కమిషన్ల నియామకానికి సంబంధించి కింది వాటిలో సరికాని జత?

1) సర్కారియా కమిషన్ - 1983
2) రాజమన్నార్ కమిటీ - 1971
3) మదన్ మోహన్ పూంఛి కమిషన్ - 2007
4) ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం - 1973

**36.** కింది అంశాలు, షెడ్యూళ్లను సరిగా జతపరచండి.

| జాబితా - I | జాబితా - I |
|---|---|
| ఎ) షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్ తెగల పరిపాలన నియంత్రణకు సంబంధించిన నిబంధనలు | 1) V |
| బి) అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం రాష్ట్రాల్లో గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిబంధనలు | 2) VI |
| సి) పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం - అనర్హతలు | 3) VII |
| డి) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన | 4) X |

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**37.** ఇటీవల ఏ హైకోర్టు స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు?

1) ఢిల్లీ 2) అలహాబాద్ 3) బాంబే 4) కలకత్తా

**38.** ఏ అధికరణం ప్రకారం జాతీయ ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు?

1) 338 (ఎ) 2) 338 3) 339 4) 340

**39.** ఇటీవల 150 ఏళ్లు పూర్తిచేసుకున్న హైకోర్టు?

1) ఢిల్లీ 2) అలహాబాద్ 3) బాంబే 4) కలకత్తా

**40.** కింది వ్యాఖ్యల్లో ఏవి సరైనవి?

ఎ) భారత రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర గవర్నరును సంప్రదించి షెడ్యూల్డ్ ప్రాంతాలను ప్రకటిస్తారు.

బి) షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనకు అవసరమైన చట్టాలను మాత్రం రాష్ట్ర శాసన సభలు రూపొందించుకుంటాయి.

1) ఎ, బి రెండూ | 2) ఎ మాత్రమే
3) బి మాత్రమే | 4) రెండూ కాదు

**41.** ఏప్రిల్ 24 న ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎక్కడ ఘనంగా నిర్వహించారు?

1) విశాఖపట్టణం | 2) తుళ్లూరు
3) విజయవాడ | 4) నారావారి పల్లె

**జవాబులు**

1-4; 2-4; 3-4; 4-1; 5-1; 6-2; 7-1; 8-4; 9-3; 10-4; 11-4; 12-1; 13-3; 14-3; 15-2; 16-4; 17-4; 18-2; 19-4; 20-1; 21-4; 22-1; 23-4; 24-2; 25-2; 26-2; 27-1; 28-4; 29-4; 30-2; 31-3; 32-1; 33-4; 34-2; 35-2; 36-1; 37-1; 38-1; 39-2.; 40-2.; 41-2.

www.eenadupratibha.net
www.eenadupratibha.net